విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 14, అక్టోబరు 2024 — 8 పేజీలు

మంచి సందేశాత్మక చిత్రాలను నిర్మించాలి: బిటెక్ రవి

విశాలాంధ్ర–పులివెందుల: నేటి సమాజంలో యువతకు ఉపయోపడే మంచి సందేశాత్మక చిత్రాలను నిర్మిం చాలని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి కోరారు. పట్టణ పరిధిలోని శిల్పారామంలో వ్యవసాయం అనే ఇండిపెండెంట్ ఫిల్మ్ ట్రైలర్ ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల ప్రాంత వాసులకు ఆహ్లాదం, ఆనందం కోసం ఈ శిల్పారామం లాంటి పార్క్‌ల వాతావర ణం ప్రజల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. శిల్పారామం మరింత అభి వృద్ధికి కృషి చేస్తామన్నారు. పులివెందుల యువకులు వ్యవసాయం ఇండిపెండెంట్ సినిమా నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రజా ప్రయోజనాల కోసం యువతకి ఉపయోగపడే -5లో

జిల్లా అభివృద్ధికి..

ప్రభుత్వం కృషి చేయాలి

అన్నమయ్యజిల్లా సీపీఐ కార్యదర్శి పీ.ఎల్. నరసింహులు

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా అభివృద్ధికి మరియు జిల్లాలో సాగు, తాగు నీటి ప్రాజెక్టుల పూర్తి కోసం, అన్నమయ్య ప్రాజెక్టు పునః నిర్మాణం కోసం కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి,సహయ కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రాయచోటి సీపీఐ కార్యాలయంలో రాయచోటి, పీలేరు నియోజకవర్గంలోని సీపీఐ సభ్యుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినా నేటికీ జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరం అన్నారు. హంద్రీ–నీవా, గాలేరు నగిరి నీటి ప్రాజెక్టులకు ఏడు దశాబ్దాలుగా అవసరమైన నిధులు కేటాయించక పోవడంతో జిల్లాలో నీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక, ఉపాధి పనులు లేకపోవడం తో జిల్లాలో ప్రజానికం బ్రతుకు తెరువు కోసం బైట దేశాలకు వెళ్లి మృత్యు వాత పడుతున్నారన్నారు. కడప – బెంగళూరు రైల్వే లైన్ పూర్తి కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన నిధులు కేటాయించి జిల్లాలో రవాణా సౌకర్యం మెరుగుపరచడానికి జిల్లాలో పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ భూములు, చెరువులు కుంటలు వాగులు ఆక్రమణలపై విచారణ జరిపి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, సుమిత్రమ్మ, విశ్వనాథ్ నాయక్, సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సుదీర్ కుమార్, కోటేశ్వరరావు, టి.ఎల్ వెంకటేష్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్, ఏఐటీయూసీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తితో..

రాజకీయాల్లోకి..

- పుట్టిన గడ్డపై మమకారం, ఆప్యాయత
- ఒకవైపు పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతూ..
- మరోవైపు ఆపన్నులకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తూ..
- పార్లమెంట్ అధ్యక్షులుగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహణ
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే లక్ష్యం

– ఇదీ పార్లమెంట్ అధ్యక్షుడి చమర్తి రాజకీయ నేపథ్యం

ఎన్ని జన్మలెత్తినా పుట్టిన గడ్డపై అనురాగం, ఆప్యాయత మరచిపోలేనిది. అలాగే జన్మనిచ్చిన గడ్డపై ఉన్నటువంటి మమకారంతో స్వచ్ఛందంగా సేవాకార్యక్రమాలు నిర్వ హిస్తూ.. సామాజిక సేవాస్ఫూర్తితో చమర్తి జగన్మోహన్ రాజు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అన్నమయ్య జిల్లా రాజకీయాల్లో రాజంపేట నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. అటువంటి నియోజకవర్గంలో తనదైన శైలిలో అనతి కాలంలోనే ప్రజలతో మమేకమవుతూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. రాజు విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎంతోమంది నిరుపేద విద్యార్థుల జీవితాలలో కొత్త వెలుగులు తీసు కొచ్చారు. అంతేకాక నియోజకవర్గ ప్రజానీకానికి అనేక సేవ కార్యక్రమాలను పెద్ద ఎత్తు న నిర్వహిస్తున్నారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలో పేదలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, ఆపన్న హస్తాన్ని అందిస్తూ నేనున్నాననే భరోసాను ప్రజలకు కల్పిస్తున్నారు.

విశాలాంధ్ర –రాజంపేట: స్వతహాగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ... సామాజిక సేవా స్ఫూర్తితో చమర్తి జగన్మోహన్ రాజు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అన్నమయ్య జిల్లా రాజకీయాలలో రాజంపేట నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. అటువంటి నియోజకవర్గంలో చమర్తి తనదైనశైలిలో ప్రజలతో మమేకవుతు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటినుంచి రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో పాటు అధినేత చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో పేద ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్ష బలంగా ఏర్పడింది. దీంతోపాటు రాజు విద్యాసంస్థలను స్థాపించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి వారి జీవితాలలో -5లో

ఘనంగా విజయదశమి వేడుకలు

- సాంస్కృతిక కళా నృత్యాలతో అలరించిన కేరళ నృత్యాలు
- హంస వాహనంపై శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ..దివ్య కాంతులతో పురవీధుల్లో ఊరేగింపు



విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరులో దసరా వేడుకలు అమ్మవారి ఆలయం నందు పది రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరిగింది. చివరి రోజు విజయదశమి నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత హంసరద వాహనంపై దర్శనమిస్తూ పురవీధులలో సాంస్కృతిక కార్యక్రమాలతో కేరళ డ్రమ్స్ నృత్యాలతో చెక్కభజన కోలాటం బాణ సంచారాలతో విద్యుత్ దీప కాంతులలో దేదివ్యమనంగా శ్రీ వాసవి మాతకు భక్తులకు గొడుగుల దివ్యకాంతులతో ప్రజానీకానికి దర్శనమిస్తూ విజయదశమి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మహిషాసురమర్ధిని దుర్గామాత పది అవతారాలతో పూజలు చేపట్టి ఆయుధాలకు శక్తిని పుంజుకుని కామ హెూదా లోబంతో ఉన్న మహిశాసురుని సంహరించి చెడుపై మంచిని గెలిపించిన విజయమే విజయ దశమిని లోక సంరక్షణ అర్థం పురాణ చరిత్ర కథలు ఈ విధంగా చెప్పబడుతున్నాయని దసరా పండుగ అంటే దేవీ నవరాత్రులేముందుగా గుర్తుకొ స్తాయి. దసరా పండుగకు ఎక్కువమంది గుర్తు తెచ్చుకునే పురాణ కథకూడా మహిషాసుర మర్ధిని కథే.మహిషాసురుడు ఒక భయంకరమైనరాక్షసుడు. దేవతలతోనే యుద్ధం చేసి వాళ్లను ఓడించి స్వర్గలోకంలో ఇంద్రుడి పదవినిచేపడతాడు మహిషా సురుడు. ఆ తర్వాతఅతను ఈ విశ్వాన్నంతటినీ తన గుప్పిట్లో పెట్టుకోవాలని ప్రయత్నిస్తుంటాడు. మహిషాసురుడి బాధ నుంచి లోకాన్నికాపాడాల్సిన అవసరాన్ని ఇంద్రుడుత్రిమూర్తులతో చెప్పుకుంటాడు. అప్పుడు ఆ త్రిమూర్తులకు వచ్చిన కోపమే ఒక ప్రకాశవంతమైన శక్తిగా మారుతుంది. ఆ శక్తి ఒక స్త్రీ రూపమై జన్మిస్తుంది. త్రిమూర్తులలో ఒకరైన శివుని శక్తి ముఖంగా,విష్ణువు శక్తి భుజాలు, చేతులుగా, బ్రహ్మశక్తి -5లో

వైసీపీ కౌన్సిలర్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మున్సిపాల్టీ 30వ వార్డుకు చెందిన వైఎస్సార్ సీపీ పార్టీకి చెందిన కౌన్సిలర్ మీగడ దీప్తి, మీగడ చంద్రశేఖర్ రెడ్డిలు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. మీగడ దీప్తి స్వగృహంలో ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి, నంద్యాల రాఘవ రెడ్డి, కొండారెడ్డిలకు ఘనంగా స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీగడ దీప్తి, చంద్రశేఖర్ రెడ్డిలకు తేదేపా కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వైపు మొగ్గు చూపి పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, మార్తల లక్ష్మిరెడ్డి, మునివర, బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

చవ్వా వేదామణి నేత్రదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రమీలమ్మ తల్లి చవ్వా వేదామణి (86 సంవత్సరాలు) ఆదివారం తెల్లవారు జామున మరణించారు. ఆ తర్వాత ఆమె కుమారులు విజయశేఖర్ రెడ్డి, కోడలు సునీత, సులోచన, కుమార్తె ప్రమీలమ్మ, అల్లుడు వైయస్ మనోహర్ రెడ్డి, మనవళ్లు జగదీశ్వర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి , అరుణ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,మనవరాళ్లు మధులిక, అనిత లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి స్వగృహం వెళ్లి ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సుగుణమ్మ సమక్షంలో పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణమ్మ మాట్లాడుతూ అంధత్వం తో ఈ ప్రపంచాన్ని చూడలేని అంధులకు చూపు ఇవ్వాలి అంటే నేత్రదానం తో మాత్రమే సాధ్యం అని, మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానంతో అంధుల జీవితాల్లో వెలుగు ప్రసాదించే ఈ పుణ్యకార్యంతో పాటు మనిషి మరణం తరువాత కూడా జీవించే అవకాశం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప అవకాశంగా భావించి, నేత్రదాన కార్యక్రమం ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకుని, అంధరహిత సమాజం కోసం ప్రోత్సాహించాల న్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వెంటనే 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు పుర ప్రముఖులు, బంధువు లు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

వెంకటలక్ష్మమ్మ నేత్రదానంతో అంధులకు చూపు



విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పంచాయితీలోని కర్నాలవీదికి చెందిన ఈతకట్టు. వెంకటలక్ష్మమ్మ (74 సంవ త్సరాలు) నేత్ర దానంతో ఇరువు రికి చూపు ప్రసాదించవచ్చని స్నేహిఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. వెంకటలక్ష్మమ్మ మరణంతో కుమార్తె అంజనాదేవి, అల్లుడువేంపల్లి ఈనాడు విలేకరి బాలం గోపాల్, మనవడు సాయి ప్రణీత్, మనవరాలు సాయి శిరీష లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి హుటాహుటిన మృతురాలి ఇంటికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

విశాలాంధ్ర -రైల్వేకోడూరు: సమాజంలో ఆల యాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు పేర్కొన్నారు.ఆలయ ధర్మకర్త దేసూరి మహేశ్వరి సుబ్రమణ్యం,ఆహ్వానం మేరకు వెళ్లి స్వామి వారిని దర్శించుకుని రథోత్స వము, చక్రస్నానము కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె బుడుగుంట పల్లిలో ప్రశాంత వాతావరణంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు.ఆలయ ధర్మకర్త దేసూరి సుబ్రమణ్యం మాట్లాడుతూ 6 రోజుల పాటు ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పూజా కార్యక్రమాలు భక్తులు పాల్గొని స్వామి అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు. బుడుగుంట పల్లిలో పండుగ వాతావరణం ఏర్పడింది.చక్రస్నాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయాన్ని, మరియు దారి పొడవునా రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు బత్తిన ఆనంద్ యాదవ్, పోతురాజు నవీన్,నార్జాల హేమ రాజ్, మందా సుబ్బరాయుడు, సతీమణి చిన్నమ్మి, తనయుడు రెడ్డయ్య, ఆలయ కార్యక్రమ నిర్వాహ కులు యామల సిద్దేశ్వర, ఎ. వెంకట రత్నం,కె బుడు గుంటపల్లి గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర- గాలివీడు: మండలంలోని పలు ఆలయాల్లో తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధల తో నిర్వహిం చిన శరన్న వరాత్రి వేడుకలు చివరి రోజు శనివారం ఘనం గా ముగి శాయి. బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ నక్షత్రం సందర్భంగా స్వామి వారి మాస కళ్యాణం నిర్వహించారు. మండలంలోని గోపనపల్లె ఇరుగులమ్మ ఆలయంలో రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.వేదపండితులు నాగఫణి కిషోర్ శర్మ దసరా పర్వదినం విశిష్టతను తెలియజేస్తూ ఆది ప్రకృతి స్వరూపిణి అయిన దుర్గాదేవి వివిధ కల్పాలలో నానావిధ దుష్టదనుజుల్ని,వివిధ రూపాలను ధరించి సంహరించి లోకానికి ఆనందాన్ని కలిగించింది. ఇలా ఎక్కడా ఆమెకి అపజయమే లేదు కాబట్టి అపరాజితా అయ్యింది. అపరాజితా దేవి స్వరూపమైన రాజరాజేశ్వరి దేవిని దర్శిస్తే అపజయమే ఉండదని వ్యాఖ్యానించారు. చివరగా జిమ్మిచెట్టు శమీ పూజ నిర్వహించారు.

ఆలయ నిర్మాణానికి రూ.20,116 నగదు అందజేతలి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని ఏటిగడ్డ రాచపల్లి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్ఆర్ ట్రేడర్స్ నిర్వాహకులు అజయ్ రెడ్డి రూ.20,116 నగదును అందజేసినట్లు గ్రామస్తులు ఆదివారం తెలిపారు. ఆలయ నిర్మాణం తరతరాలు నిలిచిపోయేటట్టు పాలరాతితో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రెడ్డయ్య రాజు, గంగరాజు, టిడిపి నాయకులు శాంత కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన మంత్రి

విశాలాంధ్ర -ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండల టిడిపి నాయకుడు దున్నతుల రఘురాం రెడ్డి అన్న కుమార్తె అనూష వివాహానికి రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆదివారం దేవుని కడప టిటిడి కళ్యాణమంటంలో హాజరై శుభాకాంక్షలు తెలిపి పెళ్లి కుమార్తెకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి నాయకులు డాక్టర్ శివకుమార్ మోదుగుల నరసింహులు అడ్వకేట్ ఆదినారాయణ రావు మామిళ్ళ రామకృష్ణ వినోద్ రెడ్డి రేవిళ్ళ బాలమున్నయ్య బీసీ నాయకులు నంద్యాల వెంకటేష్ మఠం రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు గంగమ్మ తిరుణాల

విశాలాంధ్ర -సుండుపల్లె: మండలంలోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ బుడిదేటి పల్లె లో వెలసిన శ్రీ గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో భాగంగా ఆదివారం అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్రమాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సోమవారం గంగమ్మ తిరుణాల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేరోజు రాత్రికి రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలతో చాందిని బండ్లు దర్శనం ఇస్తాయన్నారు. రాత్రికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మంగళవారం ఉదయం అమ్మవారికి బోనాలను సమర్పించడం జరుగుతుందన్నారు.

టిడిపి నేత మునిరెడ్డి కష్టానికి ఫలితం దక్కేనా..!

కష్టకాలంలో కన్వీనర్‌గా బాధ్యతలు..- గత ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో సింగారెడ్డి సక్సెస్

విశాలాంధ్ర-వేంపల్లి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత అడ్డ పులివెందులలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఎవరికి నామినేటెడ్ పదవులు దక్కుతాయోనన్న చర్చ జరుగుతుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో వైఎస్ కుటుంబాన్ని ఎదుర్కొని తెలుగుదేశం పార్టీ క్యాడర్ ను కాపాడినటువంటి వారి పేర్లు ఉండాలని క్యాడర్ మొత్తం కోరుకుంటుంది. అందులో భాగంగా పులివెందుల నియోజకవర్గం వేంపల్లె మండల కన్వీనర్ గా ఉన్న సింగారెడ్డి మునిరెడ్డి పేరు నామినేటెడ్ పదవులలో ఇప్పుడు ముందంజలో వినిపిస్తోంది. సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి వైకాపా జెండా పట్టిన ఆయన దగ్గర బంధువు అయినా సింగారెడ్డి మునిరెడ్డి మాత్రం సైకిల్ మీదనే సవారి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన క్యాడర్ కు తానున్నానంటూ భరోసా ఇస్తూ వారిలో ధైర్యాన్ని నెలకొల్పారు. ఒకానొక సమయంలో వేంపల్లె తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరణకు ఎవరు ముందుకు రాని సమయంలో కార్యకర్తల కోసం పార్టీ కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టి క్యాడర్లో ధైర్యాన్ని నింపారు. వేంపల్లె పట్టణంతో పాటు గ్రామ, గ్రామాన తెలుగుదేశం పార్టీ అభిమానులను సమీకరించి బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గంలో పార్టీకి మంచి రోజులు వస్తాయని క్యాడర్ ను నమ్మించ గలిగారు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని ఆశలు చూపిన ఆయన వైఎస్ఆర్సిపి వైపు వెళ్లకపోవడమే కాకుండా తెలుగుదేశం పార్టీ క్యాడరు ప్రలోభాలకు లొంగకుండా భవిష్యత్తుపై భరోసా ఇస్తూ నిత్యం బీటెక్ రవితో సంబంధాలు నేర్పుతూ ఎన్నికల సంబరానికి పసువు సైన్యాన్ని సిద్ధం చేశారు. సాధారణ ఎన్నికలకు ముందు నుంచే ఎన్నికల్లో ఏజెంట్ల నియామకాల పైన కసరత్తు చేయడం ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు ఎలా తీసుకురావాలన్నటువంటి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఆరు నెలల ముందే సిద్ధం చేశారు. సింగారెడ్డి మునిరెడ్డి ఈ ముందు చూపే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకున్నంత మెజార్టీ రాకపోవడానికి కారణమని వైకాపాలో కూడా అనుకోవడం జరిగిందంటే మునిరెడ్డి శక్తి సామర్థ్యాలు ఎంతో అర్థం చేసుకోవచ్చు. పులివెందుల నియోజకవర్గంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చినటువంటి బాబు భరోసా భవిష్యత్తు గ్యారెంటీ, బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహించి, నియోజకవర్గం లోని ఇతర మండలాల క్యాడర్ కు ఆదర్శంగా నిలిచారు. మునిరెడ్డి నాయకత్వంలో వేంపల్లె టిడిపి దూకుడు ఇతర మండలాలలో కూడా అప్పట్లో చర్చనీయాంశం అయిందంటే ఆయన పార్టీ అభివృద్ధి కోసం ఎంతగా కృషి చేశారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబు అరెస్టుతో ముని రెడ్డి వైకాపా వ్యతిరేక విధానాలపై మరింత పోరాటం చేయాలని నిర్ణయించు కున్నారు. తమ పార్టీ అధినేతను అన్యాయంగా అరెస్టు చేశారని పులివెందుల నియోజకవర్గం లోని అత్యధికంగా వేంపల్లెలో బాబుకు మద్దతుగా సాధారణ ప్రజలను సైతం పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసిన ఘనత మునిరెడ్డిదే అంటారు.. ఆపార్టీ నాయకులు. వైఎస్ కుటుంబంతో ఉండే సమయంలో నడిచినటువంటి మునిరెడ్డి ఆ సమయంలోనే గన్ మెన్ ల సౌకర్యం పొందేవారు. దివంగత వైఎస్ఆర్ మరణంతో వైకాపాలో చేరిన మునిరెడ్డి స్వార్థరాజకీయ, కుటిలస్వాభావం ఉన్న నేతలతో ఇమడలేక 2013లో సైకిల్ పార్టీ ఎక్కారు. సొంతదాయాది సతీష్ రెడ్డి పిలిచినా కానీ సైకిల్ దిగకుండా మునిరెడ్డి ఆ పార్టీ కోసం కృషి చేస్తున్న తీరు మునిరెడ్డికి నామినేటెడ్ పదవి ఇస్తారన్న వాదనకు బలం చేకూరుతోంది. నామినేటెడ్ పదవుల పంపకంలో ఎలాంటి న్యాయం జరుగుతుందో వేచి చూద్దాం.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: స్థానిక ఎస్‌డీఎస్ ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన చి॥ బలరాం రెడ్డి, చి॥ల॥సౌ॥ హేమలతల వివాహ వేడుకలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అన్నవరం రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, టీచరు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హ్యాపి దంత వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని గాంధీ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన హ్యాపి దంత వైద్య శాలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డా.ఎం. శ్రావన్‌కుమార్, ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పండుగ పూట కూడా పస్తులేనా:తులసి రెడ్డి

విశాలాంధ్ర– వేంపల్లి: కేంద్రంలో నరేంద్ర మోదీ,రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి నింగినంటుతుండటంతో పేదలు, సామాన్యులు పండుగపూట కూడా పస్తులు పడాల్సి వచ్చిందని ఏఐసీసీ ఏపీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మోడీ ప్రభుత్వం వంట నూనెలపై దిగుమతి సుంకం పెంచిందన్నారు. పామాయిల్ పై 27.5 శాతం విధించింది. అందువల్ల లీటర్ పై రు20 పెరిగిందని, సన్ ఫ్లవర్ పై 13శాతం నుండి 35.5 శాతానికి పెంచింది.అందువల్ల లీటర్ పై రు 29 పెరిగిందన్నారు. దీంతో వంట నూనెల ధరలు సలసల కాగుతున్నాయన్నారు. కందిపప్పు ధర కొండెక్కి కూర్చుంది.కిలో రు150 నుండి రు 180లు, ఎండు మిర్చి కిలో రు 280 నుంచి రు 280,వెల్లుల్లి కిలో రు 240 నుండి రు రు400 కు,చింతపండు కిలో రు 110 నుండి రు 140 కి పెరిగాయన్నారు. మోడీ..!దీనిని వికసిత భారత్ అంటారా?లేక విషాద భారత్ అంటారా అని ఎద్దేవా చేశారు. చంద్ర బాబు గారూ! దీనిని మంచి ప్రభుత్వం అంటారా? లేక ముంచే ప్రభుత్వం అంటారా?జగన వైకాపా పాలనలో బాదుడే బాదుడు,వీర బాదుడు అని టిడిపి,జనసేన,బిజెపి నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇప్పుడు ఏమనాలి? కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందీ అనాలా ప్రభుత్వాలే తెల్చుకోవాలని తెలిపారు. ఇప్పటికైనా ధరల నియంత్రణ మీద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని వెల్లడించారు.

కన్యకా పరమేశ్వరి దేవి గ్రామోత్సవం,ఊరేగింపు

విశాలాంధ్ర –సుండుపల్లె: మండల కేంద్రంలో వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి గ్రామోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి తొమ్మిది రోజులు పాటు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పురవీధుల్లో అమ్మవారి ప్రతిమను శనివారం ఊరేగించారు. ఆదివారం దశమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పెన్నమ్మ, ఒడిలోకి దుర్గమ్మ తల్లి

–అంతరించిపోతున్న సంప్రదాయాలను చాటి చెప్పిన సాయి నగర్ వాసులు
–తెలుగు సంప్రదాయ సాంస్కృతి ఉట్టిపడేలా కోలాటాలు

విశాలాంధ్ర–సిద్దవటం: శరన్నవరాత్రి ఉత్సవా ల్లో భాగంగా గత పది రోజులుగా వివిధ వివిధ వేషధారణలతో ప్రత్యేక పూజలు అందుకున్న సిద్దవటం మండలం ఉప్పరపల్లి గ్రామం సాయి నగర్ లో కొలువుతీరిన శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారు ఆదివారం పెన్నమ్మ ఒడిలోకి విజయదుర్గాదేవి అంతరించిపోతున్న సంప్రదాయ లను చాటిచెప్పితూ తెలుగు సంప్రదాయాల సాంస్కృతి ఉట్టిపడేలా ప్రత్యేక కోలాటాలతో గ్రామంలో పురవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా జరిగింది. గత ఆరు సంవత్సరాలుగా శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుతు న్నాయి. గ్రామంలో ఎటు చూసినా కూడా బంధు మిత్రులతో ఆడబిడ్డలతో గ్రామంలో జన సంద్రోహం తో ఈ కార్యక్రమాలు జరిగాయి. అటు చిన్నారులు వివిధ అమ్మవారి వేష ధారణలతో వేసిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురి ని ఆకట్టుకున్నాయి. ఉప్పర పల్లి గ్రామం సాయి నగర్ లో ఉన్న శ్రీమతి శ్రీ రామ భద్రయ్య కుమారులు పుత్త బాబు, నాగభూషణం వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు సమకూర్చారు. ఈ సంద ర్భంగా పి ఆర్ బి హ్యాండ్లూమ్ అధినేత పుత్త బాబు మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాయి నగర్ లో విజయదుర్గాదేవి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు వివిధ వేషధారణ అలంకరణలతో భక్తులకు దర్శనం ఇచ్చే విధంగా ఘనంగా ఏర్పాటు చేశామని ముగింపు సందర్భంగా విజయ దుర్గా దేవి అమ్మవారిని ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటలు భాజా భజంత్రీల మధ్య పాత మాధవరం పెన్నా నదిలో నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని ఈ ఉత్సవాల్లో సహకరించిన భక్తుల కు మరియు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

సంస్కరణల పేరుతో ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేయొద్దు

విశాలాంధ్ర– పోరుమామిళ్ల: విద్యారంగంలో ప్రభుత్వం చేపడు తున్న సంస్కరణలు విద్యారంగాన్ని బలోపేతం చేసేవిగా ఉండాలే తప్ప,నిర్వీర్యం చేసేలా ఉండకూడ దని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్య దర్శి పి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సంగమేశ్వరరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం పోరు మామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రమణారెడ్డి, సంగమేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ, నూతన విద్యా విధానం పేరుతో గత ప్రభుత్వం అనాలోచితంగా చేపట్టిన పాఠశాలల విలీనప్రక్రియ ప్రభుత్వ ప్రాథమి క విద్యారంగానికి తీవ్ర నష్టం కలగజేసింద న్నారు.ప్రస్తుత ప్రభుత్వమైనా ప్రాథమిక విద్యారంగా న్ని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టా లన్నారు. పద కొండో పీఆర్సీ బకాయిలు,డి.ఎ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలన్నారు. ఇక ఎపిజిఎల్ఐ, జిపిఎఫ్ లోన్లు మరియు ఫైనల్ పేమెంట్ల చెల్లింపులో విషయంలో ప్రభుత్వం వ్యవ హరిస్తున్న తీరు దారుణ మన్నారు. చనిపోయిన, పదవీవిరమణ చెందిన ఉద్యోగులకు సంవత్సరన్నర కాలంగా అర్థవేతన నగదు చెల్లింపులు జరపక పోవడం తీవ్ర అన్యాయ మన్నారు.వెంటనే చెల్లింపులు చేయకపోతే ఉద్యమం చేపట్టక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమి టీ కన్వీనర్ శివారెడ్డి,జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు ఎల్.పుల్లారెడ్డి,సీనియర్ నాయకులు రంగారెడ్డి,వాకా చంద్రశేఖర్, బాలరాజు, కస్తూరి శ్రీనివాసులు, ప్రతాపరెడ్డి, కుళ్ళాయిబాబు, పుల్లయ్య పాల్గొన్నారు.

బలమైన పునాదితోనే లక్ష్యాన్ని చేరగలం

విశాలాంధ్ర– మదనపల్లి : లక్ష్యాన్ని నెరవేర్చు కునే క్రమంలో పునాది చాలా బలంగా ఉండాలని, ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళితే ఎంతటి లక్ష్యాన్నైనా ఛేదించవచ్చని హైదరాబాద్ కు చెందిన ఇన్ కమ్ టాక్స్ అడిషనల్ ఆఫీసర్ యాదగిరి పేర్కొ న్నారు. ఆదివారం స్థానిక సంఘం ఫంక్షన్ హాల్ నం దు విద్యలో మెరిట్ మార్కులు సంపాదించిన కురబ సంఘ విద్యార్థులను ప్రోత్సహించే బహుమతి ప్రధా నోత్సవ కార్యక్రమాన్ని మదనపల్లె డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై న ఇన్కమ్ ట్యాక్స్ అధికారి యాదగిరి మాట్లాడుతూ గతంలో కురబ సామాజిక వర్గం నుంచి చదువు కున్నవారు చాలా తక్కువ మందే ఉండడంతో వెనుక బాటు తనంలోనే ఉండిపోయా మన్నారు. అయితే కాలక్రమేన ప్రతి ఒక్కరిలోనూ చైతన్యం వచ్చి చదువు పై మక్కువ పెరగడంతో ఇటీవల కాలంలో కురబ సంఘ సామాజిక వర్గం నుంచి కూడా చాలామంది చదువుపై దృష్టి సారిస్తూ విద్యార్థులు ఉన్నత పదవుల ను అధిరోహిస్తుండడం శుభ పరిణామన్నారు. ఇప్పటి నుంచైనా విద్యార్థులు తమ విద్యలో రాణించాలని అదేవిధంగా ఉన్నత స్థాయిలో రానించాలన్నారు. దీనికి కావలసింది.. కేవలం గట్టి పునాది మాత్రమే నని గుర్తు చేశారు. పునాది ఎంత బలంగా ఉంటే గెలుపు అంత సునాయాసంగా దక్కుతుందని వివరిం చారు. అనంతరం ప్రతిభ కనబర్చిన కురబ సంఘ విద్యార్థులకు అవార్డు ఇచ్చి, మెమెంటోతో శాలువా తో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫోర్స్ రిటైర్డ్ గ్రూపు కెప్టెన్ కె.పరంధామ గౌడ్, డాక్టర్ ఆర్.వెంకట్రా మయ్య, వై.హరి కుమార్ ఆర్.కె శ్రీనివాసులు, మర్రిపాటి రమేష్ , బత్తుని రెడ్డె ప్ప, కప్పల నాగరాజ, జె.రుద్రయ్య, దండు రామాం జులు, బి.వి రమణ, బి. రెడ్డెప్ప, డి. నరసింహులు, సి.మల్లయ్య, గుడే శ్రీనివాసులు, మేజారి సదాశివ , కురబ సంఘ సామాజిక వర్గ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర–నందలూరు: రాష్ట్రంలోని ప్రజ లందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని వేడుకున్నట్లు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో జమ్మి దర్శనానికి ఆలయం నుండి శ్రీకృష్ణ గీతా మందిరం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు మేళ తాళాలు, బాణాసంచా పేలుస్తూ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పూలమాల శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా ఖాన్, మహిళా మండలి అధ్యక్షురా లు పల్లె మాధవి, వైఎస్ఆర్ సీపీ నాయకులు తుమ్మల శ్రీధర్, ఏముక దుర్గయ్య, సెమీ ఉల్లా ఖాన్, విజయుడు, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు యంబలూరు నరసింహాస్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్, సంయుక్త కార్యదర్శులు యంబలూరు నరసింహ ప్రసాద్, మంచి కంటి నారాయణ, ఆలయ మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు గెలివి మల్లికార్జున శెట్టి, మేడ వెంకట కుమార్, మహిళా మండలి అధ్యక్ష, కార్యదర్శులు గెలివి జయలక్ష్మి, చలపాటి మాధవి, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు భూపాలం సునీల్ కుమార్, గెలివి లోకేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వివాహవేడుకల్లో పాల్గొన్న మంచూరు

విశాలాంధ్ర–అట్లూరు: బద్వేల్ పట్టణం శ్రీ భూదేవి, శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో పాపుదిప్పు వెంకటసుబ్బారెడ్డి, సుభద్రమ్మ వారి తనయుడు రాజశేఖర్ రెడ్డి, శ్రావ్య వారి పెళ్లి సందడిలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అలాగే కడప నగరం శివప్రియ కళ్యాణ మండపంలో జమ్మన ఓబులమ్మ, చిన్న గోపాల్ రెడ్డి దంపతుల కుమారుడు జమ్మన సుధాకర్ రెడ్డి, యశస్విని లవివాహ మహోత్సవంలో కూడా ముఖ్యఅతిథిగా పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించిన మంచూరుసూర్యనారాయణ రెడ్డి, అరవ శ్రీనివాసులు రెడ్డి రాకతో కళ్యాణ మండపాలనుండి టిడిపి శ్రేణులు, ప్రముఖ నాయకులు కార్యకర్తలు,పోటెత్తారు.

వైభవంగా ఓబుల్‌రెడ్డివారి పెళ్లి వేడుక

విశాలాంధ్ర- అట్లూరు/ బద్వేల్: బద్వేల్ మండలం కేశం పల్లి గ్రామానికి చెందిన సీఎం సుబ్బారెడ్డి తమ్ముడు విజయ భాస్కర్ రెడ్డి, ఇంద్రావతి ల కుమారుడు విష్ణు వర్ధన్ రెడ్డి, వివాహ వేడుక బద్వేల్ చెన్నంపల్లి ఆర్ఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ మట్లి వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మండల సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, అట్లూరుమండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ ఉపత్తి రామకృష్ణారెడ్డి వధూ వరులైన విష్ణువర్ధన్ రెడ్డి, శృతి దంపతులకు శుభాకాం క్షలు తెలిపి ఆశీర్వదించారు. రైల్వే కాంట్రాక్టర్ సీఎం సుబ్బారెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, వారి తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డి లకు చాలా ఏళ్లుగా వ్యక్తిగత సొంతింటి కుటుంబ సభ్యునిగా ఈ ప్రాంత వాసులందరికీ సుపరిచితుడే . ఈ వివాహ వేడుకలకు మట్లి వేణుగోపాల్ రెడ్డి, వారి బ్రదర్స్ నారాయణరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు , జెడ్పిటిసి జయరాం రెడ్డి, రిటైర్డ్ ఈఈ రాజగోపాల్ రెడ్డి, పోల్ రెడ్డిరాజకీయ రంగానికి చెందిన పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వైసిపి, కూటమి నాయకులు, పార్టీలకు అతీతంగా హాజరు కావడం విశేషం. సీఎం సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి రుచికరమైన నాన్ వెజ్ భోజనం సుమారు 2000 మందికి ఏర్పాటు చేశారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నగరంలో దసరా ఉత్సవాల్లో విద్యుత్ ఘాతానికి గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్న బాధితులను మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ బాష ఆదివారం పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ కడప నగరంలోని బెల్లం మండి వీధిలో అమ్మవారి ఊరేగింపులో విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై గాయపడిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు. గాయపడిన వారిని, ఈ ఘటనలో మృతి చెందిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

..సందేశాత్మక చిత్రాలు నిర్మించాలి

(మొదటి పేజీ తరువాయి) మంచి సందేశాత్మక సినిమాలు తీస్తూ పులివెందుల యువత జాతీయ స్థాయిలో రాణించాలని కోరుతూ వ్యవసాయం సినిమా బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థ సారథిరెడ్డి, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, టీడీపీ కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి, టీడీపీ తొండూరు, మండల కన్వీనర్లు శివమోహన్ రెడ్డి,డ్డి, విశ్వనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, అమర్ నాథ్ యాదవ్,మా ఊరి సినిమా నిర్మాత మంజునాథ రెడ్డి, శేఖర్ రెడ్డి. అలాగే వ్యవసాయం ఇండిపెండెంట్ సినిమా నిర్మాత సారెడ్డి గంగాధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, రైతుబిడ్డ పులివెందుల హరి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.

వైభవంగా శమీ పూజ మహోత్సవము

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు దేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా మూడో తేదీ నుండి 13వ తేదీ వరకు వైభవంగా నిర్వహించారు అందులో భాగంగా ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు ప్రత్యేక కలిసోత్సవాలు అఖండ స్థాపన ము ఆలయ వేద పండితుల మధ్య వైభవంగా నిర్వహించారు అందులో భాగంగానే శనివారం విజయదశమి సందర్భంగా ప్రత్యేకంగా కార్యక్రమాలతో పాటు రాత్రికి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు గోవిందమాంబ, ఊరేగింపుతో వైభంగా నిర్ణయించారు భక్తుల మధ్య వేద పండితులు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి ఆలయంలో కూడా అమ్మవారి దేవీ నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు అమ్మవారికి ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు కలిసొస్తవాలు శనివారం ప్రత్యేకంగా అమ్మవారిని ప్రత్యేక పూజలు తో పాటు శమీ పూజో మహోత్సవము బద్వేల్ రోడ్లు ఉన్న అరుగులు వద్దకు బానసంచారాలు మంగళ వాయిద్యాలతో భక్తుల మధ్య అంగరంగ వైభవంగా శమి పూజొమహోత్సవము బ్రహ్మంగారు గోవిందమాంబ ఈశ్వర్ దేవిని శమీ పూజో మహోత్సవము మఠం ఆస్థాన వేద పండితులు, దివంగత మఠాధిపతులు కుమారులు వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి వీరభట్లమయ్య దత్తాత్రేయ స్వామి దిగవంత మఠాధిపతులు రెండో భార్య మారుతి మహాలక్ష్మి కుమారులు గోవిందస్వామి, ఈశ్వరీదేవి ఆలయం మఠాధిపతులు వీర శివకుమార్ స్వామి, ప్రత్యేక పూజలు పాల్గొన్నారుభక్తుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుం డా బ్రహ్మంగారిమఠం ఏఎస్ఐ గుర్రప్ప తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

వైభవంగా దేవి నవరాత్రి మహోత్సవం : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్న వరాత్రి మహోత్సవ ఆలయంలో ప్రత్యేకంగా మూడు తేది నుండి 13 వరకు అంగరంగ వైభవంగా ప్రతిరోజు వాసవి మాతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు వివిధ కార్యక్రమాలతో పాటు వివిధ రకాల అలంకారం ను అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు శనివారం శుద్ధ దశమి శమి దర్శనం శోభయాత్ర వసంత మహోత్సవం కార్యక్రమాలను వాసవి మాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్ణయించారు. జమ్మి శమి పూజొమహోత్స వము ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు యువజన కమిటీ మహిళా కమిటీలు పాల్గొని విజయవంతం చేశారు.

ఘనంగా అమిర్ బాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు జన్మదిన వేడుకలను ఆదివారం కడప నగరంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమం లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ ఆధ్వర్యంలో భారీ కేకు కటింగ్ కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప తెలుగు యువత నగర మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ , రాష్ట్ర డాక్టర్ సెల్ జనరల్ సెక్రటరీ నజీమ్ ఉద్దీన్ , కడప నగర ఉపాధ్యశులు కొండ సుబ్బయ్య,రఫీ కాన్ , అప్సర్ అలీ ఖాన్, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహ్మాన్ , షేక్ ఫయాజ్ ,ఐటిడిపీ నగర అధ్యక్షులు డాక్టర్ వరకుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు రామలచుమ్మ, జిల్లా మహిళా అధికార ప్రతినిధి కటారి స్వర్ణలత ,చీకటి చార్లెస్,రాయల్ కరిముల్లా, బుల్లెట్ భాష, అబ్దుల్ ఖాదర్, నూర్ భాషా, గోర్ల శ్రీనివాసులు , బసిరెడ్డి రమణారెడ్డి, పాల్గొన్నారు.

పొట్టేలు సినిమా అన్ని వర్గాలకు నచ్చుతుంది

హీరో యువచంద్ర కృష్ణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: పొట్టేలు సినిమా అన్ని వర్గాలను ఆకర్షిస్తుందని సినిమా హీరో యువచంద్రకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం సినిమా ప్రచారంలో భాగంగా కడపలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో సినిమా సాగుతుందని ఇది ఆడ బిడ్డ చదువు కోసం తండ్రి పడే కష్టాల నేపథ్యంలో సినిమా ఉంటుందన్నారు. అనన్య నాగళ్ల హీరోయిన్గా తాను హీరోగా నటిస్తున్నామన్నారు. "నాకు తొలిసినిమా, డైరెక్టర్ సాహిత్మతు కూరుకు రెండో సినిమా పొట్టేలు అని అన్నారు. ఈనెల 25వ తేదీన రెండు రాష్ట్రాల్లో సుమారు 265 థియోటర్లలో ప్రదర్శితమవుతుందన్నారు. శేఖర్ చంద్ర ఆరు పాటలకు సంగీతం సమకూర్చారన్నారు. మంచిగా పాటలు వచ్చాయని ప్రతి ఒక్కరికి సినిమా నచ్చుతుందన్నారు. కడప జిల్లా ప్రజలు సినిమాను ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం సినిమా పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలోచిత్ర బృందం పాల్గొన్నారు.

యువతను ఆకట్టుకున్న సియన్‌జి ఫ్రీడం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : యువత దసరా వచ్చిందంటే కొత్త కొత్త బైకులతో రోడ్లపై రైయ్ రైయ్ అంటూ తిరిగేందుకు ఇష్టపడుతున్నారని ఈ సంవత్సరం బజాజ్ కంపెనీ వారు విడుదల చేసిన సీ యన్ జి ఫ్రీడం బైకులను ఇష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ సంవత్సరము బజాజ్ కంపెనీ వారు విడుదల చేసిన సిఎన్జి ఫ్రీడం బైకులను మధ్యతరగతి కుటుంబాలు ఇష్టపడుతున్నట్టు తెలుస్తుంది ఎందుకనగా ఒక కేజీ గ్యాస్ తో 102 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు మొత్తానికి ఒక లీటర్ పెట్రోల్ తో 65 కిలోమీటర్ల ప్రయాణించవచ్చుఅని మిడిల్ క్లాస్ వాళ్ళని దృష్టిలో పెట్టుకొని ఈ వెహికల్ లాంచ్ చేయడం జరిగిందని హరుణ్ బజాజ్ సంస్థ ఎండి అహ్మద్ భాషా తెలిపారు. బజాజ్ సిఎన్జి వెహికల్ ని లాంచ్ చేయడం చాలా సంతోషం అన్నారు. పెరుగుతున్న పెట్రోల్ రేట్లు దృష్ట్యా సిఎన్జి బైక్ రావడం మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా కడప లోని హరుణ్ బజాజ్ షోరూం వారు ఏర్పాటుచేసిన తొమ్మిది రోజులు మెగా లోన్ అండ్ ఎక్స్ఛేంజ్ మేళాలో దసరా ఆఫర్లలో సుమారు 700 బైకులు అమ్ముడుపోగా దసరా పండుగ రోజు మాత్రం దాదాపు 318 బైకులు అమ్ముడుపోయినట్లు ఆయన తెలిపారు. దసరా 9 రోజులు లో దాదాపు 1018 బైకులు వినియోగదారులు కొనుగోలు చేశారని తెలిపారు. ప్రతి దసరా పండుగ ఆఫర్లలో భాగంగా ఈ సంవత్సరం ప్రతి కొనుగోలు దారుడికి లాభం చేకూరేల హరుణ్ బజాజ్ వారు ప్రతి బైక్ పైన రూ.16,000 వినియోగదారునికి లాభం చేకూరేలా సంస్థ నిర్ణయం తీసుకొని ప్రజలకు ఈ అవకాశాన్ని కల్పించామని తెలిపారు. ఈ దసరా ఆఫర్ ను దీపావళి వరకు పొడిగిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బజాజ్ కంపెనీ వారు ఇటీవల విడుదల చేసిన సరికొత్త బైక్ సి ఎన్ జి ఫ్రీడమ్ బైక్ ఎక్కువమంది యువత ఇష్టపడుతున్నట్లు ఆయన తెలిపారు. సి ఎన్ జి ఫ్రీడం బైక్ కావలసినవారు అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.హరుణ్ బజాజ్ సంస్థ పై ఎంతో నమ్మకం ఉంచి వినియోగదారులు కొనుగోలు చేస్తున్న బైకులపై ప్రతి సంవత్సరం వినియోగదారుల కొరకు మా సంస్థ నుండి వినియోగదారులకు మేలు జరిగే విధంగా ఆఫర్ ఇస్తున్నామని తెలిపారు. మా సంస్థ ఏర్పాటుచేసిన దసరా పండుగ సందర్భంగా ఎగ్జిబిషన్ మేళ లో మొదటగా కొనుగోలు చేసిన వినియోగదారులకు మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష చేతుల మీదుగా బైక్ కీని అందజేశామని తెలిపారు. రాబోయే రోజులలో కూడా మా సంస్థ వినియోగదారులకు అండగా ఉంటూ వారికి లాభం చేకూరేందుకు సంస్థ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. మా సంస్థను నమ్మి కొనుగోలు చేసిన జిల్లాలోని వినియోగదారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనరల్ మేనేజర్ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే ఎక్కువగా బజాజ్ బైకులు అమ్ముడుపోయాయని తెలిపారు. మైలేజ్ లోను రోడ్డు గ్రిప్ లోను మన్నిక లో బజాజ్ కంపెనీ బైకులు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయని ఆయన తెలిపారు.

అగ్రిసెట్లో మెరిసిన మండల విద్యార్థినులు

విశాలాంధ్ర - ఖాజీ పేట: అగ్రిసెట్లో మెరిసిన ఖాజీపేట మండల విద్యార్థినిలు నవ్య శ్రీ, భవ్య శ్రీ వరుసగా 19 28వ ర్యాంకు సాధించారు. బీఎ స్సీలో ప్రవేశాల కోసం నిర్వ హించిన అగ్రిసెట్-2024 ప్రవేశపరీక్షలో మండల పరిధిలోని నాగసాని పల్లె గ్రామానికి చెందిన శీర్ల రాజు యాదవ్, శంకరమ్మల కుమార్తె శీర్ల నవ్యశ్రీ రాష్ట్రస్థాయిలో 19 వ ర్యాంకు సాధించిగా తిప్పాయపల్లెకు చెందిన చంద్ర ఓబులరెడ్డి, నాగలక్ష్మ మ్మల కుమార్తె వై. లక్ష్మీభవ్యశ్రీ రాష్ట్ర స్థాయిలో 28వ ర్యాంకు సాధిం చింది . వ్యవసాయ శాస్త్రవేత్తలు కావాలన్నది వీరి ధ్యేయమని తెలిపారు. రాష్ట్రస్థాయిలో మంచిర్యాంకులు సాధించడం పట్ల కుటుంబ - సభ్యులు, బంధుమిత్రులు హర్షం వక్తం చేశారు. నంద్యాలలోని ప్రభుత్వ వ్యవసాయ కళాశా లలో భవ్య అగ్రికల్చర్ డిప్లొమో చదవగా నవ్య శ్రీ పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్ ఆర్.ఎ.ఆర్.స్ తిరుపతి కాలేజీలో డిప్లమో పూర్తి చేసింది.

చెల్లింపులు మరిచిన ప్రభుత్వం: ఎస్టీయు

విశాలాంధ్ర- రాయచోటి : ఉద్యోగ ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు రాయచోట్లను ఎస్ టి యు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ సర్వీస్ మొత్తం ఉద్యోగులు దాచుకున్న డబ్బు నుంచి పిఎఫ్ లోన్లు, ఏపీ జి ఎల్ ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్స్, ఆర్జిత సెలవుల నగదు చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని విమర్శించారు. పిల్లల చదువులకు, ఇంటి నిర్మాణానికి, పిల్లల పెళ్లిళ్లకు దాచుకున్న డబ్బు ఉపయోగపడుతుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశ మిగిలిందని, సమయానికి అందకపోవడం తో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని తెల్పారు. సంవత్సరాల తరబడి రావాల్సిన బకాయిల కోసం ఉద్యోగులు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. న్యాయబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలు అత్యవసరాలకు అందకుండా సంవత్సరాలు తరబడి పెండింగ్లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. డి ఎ, పి ఆర్ సి బకాయిలను చెల్లించా లన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలగంగారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులను తక్షణమే చెల్లించాలని, ఉపాధ్యాయులకు యాపుల భారం తగ్గించి బోధనకు పరిమితం చేయాలని తెలిపారు. బోధ నేతర పనుల నిర్వహణ కోసం ప్రతి పాఠశాలకు డిజిటల్ అసిస్టెంట్ ను నియమించాలని తెలిపారు. పాఠశాలల నిర్వహణ కోసం ఈ విద్యా సంవత్సరం పాఠశాల నిర్వహణ గ్రాంట్ ను విడుదల చేయాలని తెలిపారు. అన్నమయ్య, సత్యసాయి జిల్లాల అధ్యక్షులు శివారెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆర్జిత సెలవుల బకాయిల చెల్లింపులో సంవత్సరాల తరబడి జాప్యం కారణంగా ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని, గత రెండు సంవత్సరాల నుండి పెట్టిన ఆర్జిత సెలవులను రద్దుచేసి, కొత్తగా ఆర్జిత సెలవులను పెట్టుకునే అవకాశం కల్పించాలని కోరారు. వెంటనే ప్రభుత్వం దీర్ఘకాలిక బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సి ప్రకటన ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని, 117 జీవోను రద్దు చేయాలని,మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పని సర్దుబాటు అసంబద్ధాలను తొలగించాలని, బోధనకు ఆటంకం కలిగిస్తున్న యాపులను రద్దు చేయాలని,సిఫారసు బదిలీలను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మురళీ కుమార్, జిల్లా నాయకులు సుధాకర్, రామానుజులు ,గోపికృష్ణ, రెడ్డయ్య, నాగరాజు, శివశంకర్, కృష్ణారెడ్డి, రమణయ్య, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

డోలాదిరోహణ అలంకారంలో వాసవి మాత

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి శరన్నవరాత్రులు భాగంగా ఆఖరి రోజు వాసవి మాత "డోలాదిరోహణ" అలంకారంలో దర్శనమిస్తున్నది. మంత్రపుష్పం, నవదీప హారతులు, తీర్థ ప్రసాద వినియోగం జరిగినది.ఉదయం పంచామృతఅభిషేకం, సహస్రనామం, మధ్యాహ్నం వసంతోత్సవం ,అన్నసంతర్పణ జరిగినది. వైభవం గా గ్రామోత్సవం శనివారం రాత్రి విజయలక్ష్మి అలంకారంలో ఉన్న వాసవి మాతను గ్రామోత్స వం ఆర్యవైశ్యులు వైభవంగా నిర్వహించారు అమావాస్య అధ్యక్షుడు మనోహర్ బాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

ఘనంగా విజయదశమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి) పాదాలుగా ఆ స్త్రీ మహి షాసురుడిని చంపే శక్తి అవుతుంది. శివుడు శూలాన్ని, విష్ణువుచక్రాన్ని, ఇంద్రుడు వజ్రాయుధా న్ని, వరుణ దేవుడు పాశాన్ని ఇలా ఒక్కొక్క దేవుడు ఒక్కోఆయుధాన్ని అందించి మహిషాసుర మర్దినీ దేవిని యుద్ధానికి పంపిస్తారు. ఆ యుద్ధంలో మహిషాసు రుడితో భీకరమైన పోరు జరిపి అతడిని చంపేస్తుంది. చెడుపై మహిషాసురమర్దిని సాధించిన ఈ విజయానికి గుర్తుగానే ఆశ్వయుజ మాసంలో వచ్చే దశమి రోజున (అక్టోబర్ 12) దసరా పండుగ జరుపుకుంటారు. దేవీ నవరాత్రుల్లో అమ్మవారి ఉగ్రరూపం 'మహిషాసుర మర్దిని' రూపమే.మహిషాసురుడిని చంపిన మహిషాసు రమర్దినీ దేవిని దసరా రోజున పూజిస్తే అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.అమ్మవారిని మొక్కుతూ 'అయిగిరి నందిని' స్తోత్రం చదివితే కొత్త శక్తి వస్తుందని నమ్ముతారు. కేవలం దసరా పండుగ రోజునేకాకుండా, మామూలు రోజుల్లోనైనా జీవితంలో ఏదైనా నిరాశ కలిగినా, అనుకున్నపని చెయ్యలేకపోతున్నా అమ్మవారిని తలచుకొని, ఈ స్తోత్రం చదివితే కొత్త శక్తినిపొందొచ్చని చాలామంది నమ్ముతారు.దేవీ నవరాత్రులలో అత్యుగ్ర రూపము మహిషాసుర మర్దినీ దేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్దినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసినది.సింహ వాహనమును అధిష్ఠించిఆయుధములను ధరించిన అమ్మ సకల దేవతల అంశలతో మహాశక్తి రూపములో దర్శనమిస్తుం ది. మహిషాసురుడనేరాక్షసుడను సంహరించిన అమ్మ ను మహిషాసురమర్దినీ దేవిగా పూజిస్తే శత్రుభయ ములు తొలగిపోయి సకలవిజయములు కలుగుతాయి. ఈ అమ్మనుపూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితము లభిస్తుంది.కామం, క్రోధం, లోభం అనేవి మూడు నరకద్వారాలు. అవి ఆత్మ వినాశకాలు. కాబట్టి బుద్ధిమంతుడైన ప్రతిమనుషుడు వాటిని త్యజించాలి' అని భగవద్గీతలో కృష్ణుడు అర్జునుడికి హితబోధ చేశాడు. ఈ ఒక్క వాక్యంలోనే అసలైన దసరా పండుగ ఉంది. చెడుపై మంచి విజయం సాధించే శుభసం దర్భమే దసరా. దసరా పండుగను దశకంఠుడైన రావ ణుణ్ణి సంహరించాలని చేసుకుంటారు. ఆ దశ కంఠాలు మానవుల్లోని దుర్గుణాలకు ప్రతీకలు. ప్రతి మనిషిలోనూ బహిరంగంగా.అంతర్గతంగా ఉండే లక్షణాలను గుర్తించి వాటిని ఎంత వరకూ అణిచివేయగలుగుతాడో అంత విజయం సాధించినట్లు. ప్రతి మనిషి పుట్టుకతో మంచి వాడు కాదు చెడ్డవాడు కాదు. పెరిగే క్రమంలో చేసుకునే అలవాట్ల, అభిరుచులు, మానసిక స్థితుల కారణంగా మారిపోతూంటారు. ఈ క్రమంలో వారు చేసే పనులు పక్క వారికే కాదు కుటుంబసభ్యులనూ బాధపెడుతూ ఉంటాయి. ఇది మంచి.ఇది చెడు అని చెప్పే వారు ఎవరూ ఉండరు. ఎవరికి వారు తెలుసుకోవాల్సిందే. అలా తెలుసుకుని తమను తాము మార్చుకునే పోరాటం చేయడమే చెడుపై చేస్తున్న యుద్ధం. అలాంటి అవలక్షణాలపై విజయం సాధించడమే అసలైన దసరా తాత్కాలికమైన సుఖాలు నిజమైన సంతృప్తిని ఎన్నటికీ ఇవ్వలేవు. తాత్కాలిక ఆనందాన్ని కలిగించుకోవడం కోసం మిగతా జీవితాన్ని నరకం చేసుకుంటారు. అలాంటి ఆలోచనలే మనలోని అసలు రావణుడు. ఎప్పుడైతే అన్నీ ఆలోచించి కామం, క్రోధం, లోభం విషయాల్లో మనపై మనం విజయం సాధిస్తే అప్పుడే జీవితాల్లోకి అసలైన దసరా వస్తుంది. వీటిని ఎలా అదుపు చేసుకోవాలన్న దానికి ప్రత్యేకమైన పారామీటర్స్ ఉండవు. మానసికంగా బలంగా ఉంటే చాలు. ఆ శక్తి దుర్గమ్మ ఇస్తుందన్న ధైర్యంతో ముందుకు కదలండి. అసలైన దసరా విజయదశమి జరుపుకోవడం జరుగుతుంది.

సేవా స్ఫూర్తితో ..రాజకీయాల్లోకి

(మొదటి పేజీ తరువాయి) కొత్త వెలుగులు నింపుతూ సేవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిం చారు. అలాగే రాజంపేట నియోజకవర్గ పరిధిలో పేదలకు, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు, ఆపన్న హస్తాన్ని అందిస్తూ నేను ఉన్నానే భరోసాను జగన్ హన్ రాజు కల్పిస్తున్నారు. రాజకీయ రంగంలో ప్రవేశించిన అనతి కాలంలోనే రాజంపేట రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. పుట్టిన ఊరి కోసం ... తన విద్యాసంస్థల ద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాల ను కల్పిస్తూ.. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నారు. రాజకీయాలలో స్థిరపడి జన్మ స్థలమైన ఈ ప్రాంత ప్రజలకు సేవలందించే లక్ష్యంతో 2014 సంవత్సరంలో ప్రత్యక్ష రాజకీయ రంగ ప్రవేశం చేసి టికెట్ ఆశించారు. తర్వాత 2019 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేయాలి అనుకున్నప్పటికీ అధినేత చంద్రబాబు నాయుడు సూచన మేరకు తప్పుకోవాల్సి వచ్చింది. తర్వాత రాజంపేట టిడిపి నియోజకవర్గ నేతగా ప్రజలకు అం దుబాటులో ఉంటూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్ళారు. నియోజక టవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చమర్తి జగన్మోహన్ రాజు చేస్తున్న కృషిని గుర్తించి అధి నేత చంద్రబాబు నాయుడు 2023 సంవత్సరంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారు. అధినేత అప్పగించిన బాధ్య తలను స్వీకరించి నేటికీ సమర్థవంతంగా తన బాధ్యత ను నిర్వర్తి స్తున్నారు.రాజకీయ రంగప్రవేశం చేసిన అనతి కాలంలోనే పార్లమెంట్ కేంద్రమైన రాజంపేటలో పట్టు సాధించి, ప్రజాదరణను సొంతం చేసుకున్నారు. 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించి అన్ని వర్గాల ప్రజల నుండి సమర్థవంతమైన నాయకుడుగా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. రాజంపేట అసెంబ్లీ టికెట్ కోసం చివరి నిమిషం వరకు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వలన అధినేత చంద్రబాబు నాయుడుపై ఉన్నటువంటి మమకారంతో ఆయన మాటను శిరోధార్యంగా భావించి తనకు వచ్చే అవకాశాన్ని కూడా వదులు కున్నారు. అయినప్పటికీ టికెట్ రాలేదని ఏమాత్రం బాధపడకుండా పార్టీ నిర్ణయానికి శిరస్సు వంచి పార్లమెంట్ కేంద్రంలో టిడిపి గెలుపు కోసం ఒక సైనికుడుగా పనిచేసి పసుపు జెండాను రెపరెపలాడిం చారు. పసుపు కండవాను మెడలో వేసుకుని పదవులు ఆశించకుండా పార్టీ కోసం పనిచేస్తున్న నాయకుడిగా అధిష్టానం వద్ద ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీ అధికారంలోకి రాగానే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు పార్టీ నేతలను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ నిర్విరామంగా ముందుకు సాగుతున్నారు.

పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం రాయచోటి డైట్ కళాశాల ఆవరణలో జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు బి వి రమణ ఆధ్వర్యంలో జరిగి నది. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన పెన్షనర్లందరికీ శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. పెన్షనర్లందరికీ అడిషనల్ క్వాంటం పెన్షన్ పునరుద్ధరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది. పెన్షనర్ లందరికీ ఇప్పటివరకు ఉన్న అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైనది. వెంటనే పే రివిజన్ కమిషన్ పి ఆర్ సి 2024 ను ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. కొత్తగా పదవీ విరమణ చేసిన పెన్షనర్లు అందరినీ సంఘ సభ్యులుగా చేర్చుకోవడం జరిగినది. పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ పెన్షనర్ లందరికీ ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ చేసి ఐదు లక్షల వరకు నగదురహిత చికిత్సలు పొందేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వములో వివిధ స్థాయిలలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగస్తులందరూ ఈ సమావేశంలో పాల్గొనడం జరిగినది మరియు తమ విలువైన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ సమావేశంలో సంఘ నాయకులైన రెడ్డన్న , వాకా రెడ్డి కుమార్ పాల్గొన్నారు.

కాణిపాకం వినాయకుని దర్శించుకున్న ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాణిపాకం వినాయకున్ని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు ప్రసాద్ బాబు దర్శించుకున్నారు. ఆదివారం ఆయన కాణిపాకం వెళ్లి వినాయ కుణ్ణి దర్శించుకున్నారు. ఈ క్రమంలో ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించారు. ఆలయ విశిష్టత, స్వామివారి చరిత్రను పురోహితుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. అనంతరం ప్రసాద్ బాబుకు స్థానిక తెలుగుదేశం నాయ కులు తరుగు మహేష్ ఆధ్వర్యంలో స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలు అందజేసి శాలువా కప్పి పూలమాలలతో సన్మానించి ఆలయ అర్చకులు ఆశీర్వదిం చారు. అనం తరం ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కాణి పాకం వినాయకుని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

లక్ష్మి పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అన్నదానం గొప్ప పుణ్య కార్యం

విశాలాంధ్ర-సంబేపల్లి :విజయదశమి సందర్భంగా సంబేపల్లి మండలం, అడవికాంపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి గుడిలో శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం సుభిక్షంగా ఉండి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొనిఅన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమని విజయదశమి రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. అన్నదానం గొప్ప పుణ్య కార్యమని ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలన్నారు.ఈ సందర్భంగా మంత్రికి అడవికాంపల్లె గ్రామ ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు అనంతరం గ్రామంలో ప్రధాన సమస్యలు అయిన సీసీ రోడ్ల గురించి అడగడం జరిగింది అలాగే కొందరు రైతులు వారు బూమి సమస్యలు గురించి మంత్రి గారి దృష్టికి తీసుకురావడంతో వారు వెంటనే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు,మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి,ఎంపిటిసి రామరాజు ,మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రెడ్డి, బిజేపి నాయకులు రేపన శివప్రసాద్, సుబ్బరాజు, రంగారెడ్డి,శశిధర రెడ్డి, రమేష్ యాదవ్,టీడిపి నాయకులు,కార్యకర్తలు , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అపర సరస్వతీ పుత్రుడు డాక్టర్ ఎన్.సేతు

- విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే ఆయన తపన

- ఆయన పుట్టినరోజు వేళ కొనియాడిన ప్రముఖులు

విశాలాంధ్ర-మదనపల్లె : పట్టణం లోని సొసైటీ కాలనీలోని విజయ భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు సరస్వతి పుత్రుడని పట్టణంలోని ప్రముఖులు పేర్కొ న్నారు. ఆదివారం పాఠశాల ఆవర ణంలో డాక్టర్ ఎన్.సేతు జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. ఈ వేడుకలకు పట్టణంలోని ప్రముఖులు,రాజకీయ నాయకులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా విజయభారతి హైస్కూల్ ద్వారా ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి,వారిని సన్మార్గంలో నడిపించి,ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు.చిరునవ్వుతో పలకరించే మనస్తత్వం,ఆయన మాట్లాడే విధానం విద్యార్థుల తల్లిదండ్రులను,ప్రజలను మంత్రముగ్ధులను చేస్తుందన్నారు.అంతేకాకుండా ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ సమాజ సేవలో తనవంతు పాత్ర పోషిస్తున్నారని కితాబు నిచ్చారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న

డాక్టర్ ఎన్.సేతు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా పాఠశాలల్లో నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం భక్తిపారవశ్యంగా సాగింది.కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి,పసుపులేటి శశి కుమార్,సీడ్ మల్లికార్జున నాయుడు,యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి,బర్నేపల్లి రవికుమార్,ఓసూరి కిరణ్ కుమార్,పూల నాగరాజు,బోడెం రాజశేఖర్, సాయి శేఖర్ రెడ్డి,కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్,పునీత్ తదితరులు డాక్టర్ సేతుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధ పూజ

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు పోలీసు ఆయుధగారం, పోలీసు వాహ నాల విభాగాల్లో దుర్గామాత చిత్రపటం, ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో శనివారం ఘనంగా ఆయుధ పూజ జరిగింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో, జిల్లా ప్రజలు జిల్లా, రాష్ట్ర పోలీసులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్, రాయచోటి పట్టణ డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణ మోహన్ ప్రత్యేక పూజలు చేశారు. ఆనవాయితీ ప్రకారం పోలీసుల ఆయుధాగారంలోని పోలీసులు దైనందిన విధుల్లో వినియోగించే ఆయుధాలకు, వివిధ రకాల అత్యాధునికమైన ఆయుధాలకు, పోలీసు విభాగంలోని వివిధ రకాల వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదు రు కాకూడదంటూ ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు, జిల్లా, రాష్ట్ర పోలీసులు, వారి కుటుంబ సభ్యులు, సంతో షంగా జీవించాలని, పోలీసులకు తమ దైనందిన విధులు, సేవల్లో విజయాలు చేకూరాలన్నారు. ఆయు:రారోగ్యాలు, అభివృద్ధి జరగాల న్నారు. ప్రజలతో మమేకమై పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందేలా పోలీసు విధులు ఉండాలని డిఎస్పీ ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి.వి.సత్యనారాయణ, డ్యూటీ ఆఫీసర్ ఆర్ఎస్ఐ జి.రవి, ఏఆర్ఎస్ఐలు, ఆర్మర్లు రాజశేఖర్ రెడ్డి, కుప్పుస్వామి, ఆర్మ్డ్ సిబ్బంది, భాస్కర్, రఘునాథ్, స్థానిక పోలీసులు, ఏఆర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ సత్యమ్మ తల్లి ఊరేగింపు

విశాలాంధ్ర- పీలేరు :మహా మాన్వితమైన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ సన్నిధానంలో మొదటి సారిగా దసరా శరన్నవరాత్రి ఉత్స వాలు నిర్వహించాలని 11 మందితో కూడిన ఆలయ కమిటీ సభ్య లు అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి అమర్నాథరెడ్డి కోశాధికారి ప్రభాకర్ రెడ్డి చక్రపాణి సర్పంచ్ గుర్రప్ప సత్యనారాయణ రెడ్డి శేఖర్ హరి రమేష్ అమ్మవారికి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరపాలని సంక ల్పంతో నిర్ణయిం చుకున్నారు.3వతారీఖున నుండి 12వ తారీకు వరకు అమ్మవారి ఉత్సవాలకు కమిటీ సభ్యులు సత్యమ్మ తల్లి నీ ఉత్సవాలను ప్రారంభించారు.శక్తి సామర్థ్యాలు ప్రసాదించి మిమ్ము లను నమ్ముకున్న భక్తులచే ఆలయ కమిటీ అభివృద్ధికి ఇతోదిక విరాళాలు సేవలులో పాల్గొని మంచి మనసును ప్రసా దించు తల్లి అని త్రికరణ శుద్ధిగా ప్రార్థించారు. అమ్మవారి పుట్టిల్లు అయిన ఎత్తి వారిపల్లిగ్రామస్తులు సమక్షంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు.శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో ఊరేగింపు సంద ర్భంగా జయరాంరెడ్డి కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కావించారు. నిమ్మనపల్లికి చెందిన రమేష్ అనే భక్తుడు అమ్మ వారికి నూట ఒక్క కొబ్బరికాయలతో మొక్కు చెల్లించుకున్నారు. పీలేరుకు చెందిన ఉపాధ్యాయురాలు కళ్యాణి50వేలు వారి బంధువులు రూ.20వేలు ఆలయ అభి వృద్ధికి విరాళం ప్రకటిం చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడానికి సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్తులకు విరాళ దాతలకు అమ్మవారి భక్తులకు గ్రామం మండలం రాష్ట్రం దేశ విదేశాల నుంచి ఆలయానికి విచ్చేసిన అతిథులు ముఖ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో నల్ల గంగమ్మ అమ్మవారు

విశాలాంధ్ర-సంబేపల్లి :తొమ్మిదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు , అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆలయం దేవరరాయు నల్ల గంగమ్మ అమ్మవారికి విజయదశమి సంధర్భంగా శనివారం ప్రత్యేక అలకరణ ఆలయ అర్చకులు అరుణాచలం పూజలు నిర్వహించారు ,దసరా సందర్భంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు భక్తులతో నల్ల గంగమ్మ దేవాలయం కిటకిటలాడింది.ఆలయ అర్చకులు అమ్మవారినీ పూజిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ చెరుకుగడను వామహస్తముతో ధరించి, దక్షిణ హస్తముతో అభయాన్ని ప్రసాదిస్తూ, శ్రీచక్రరాజ దేవతగా వెలుగొందే తల్లి శ్రీరాజరాజేశ్వరిదేవి ఈ రోజు అమ్మవారిని దర్శించడం వల్ల అంతా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం దసరా ఉత్సవాల సంపూర్ణ పుణ్యాన్ని అందరికీ అందింపచేసే అపరాజితాదేవిగా, చల్లనితల్లిగా శ్రీరాజరాజేశ్వరీ దేవి అలంకారంలో దర్శనం ఇస్తుంది అన్నారు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు సంధర్భంగా భక్తులకు ఆలయంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

వీరభద్ర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి మండిపల్లి

విశాలాంధ్ర-రాయచోటి : విజయదశమి సందర్భంగా రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారికి శనివారం ఉదయం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు పూర్ణకుంభ స్వాగతం, వేదమంత్రోచ్చారణలతో మంత్రివర్యులను ఆలయంలోకి తీసుకెళ్లారు. శ్రీ వీరభద్ర స్వామి, భద్రకాళి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించి వేదాశ్వీరచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్రం

సుభిక్షంగా ఉండి అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్వామి, అమ్మవార్లను వేడుకున్నానన్నారు. విజయదశమి సందర్భంగా శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె : నీరుగట్టువారిపల్లిలోని టమోటా మార్కెట్ నందు గల ఎంఆర్ఎం మండీ యజ మానులైన, ఎస్.ఏ. మస్తాన్ టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలికుంట నాగయ్య ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా ముసలికుంట నాగయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలు దసరా ఉత్సవాలను ఎంతో ఘనంగా జరుపుకున్నారన్నారు.దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలతో జీవించాలన్నారు.ఈ శుభదినాన ముసలికుంట నాగయ్య మంచి కార్యక్రమం ఏర్పాటు చేశారని,ఇందుకు తాను హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం నాగయ్య మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపిస్తున్న నాయకుడు షాజహాన్ బాషా అని,ఆయన సారథ్యంలో తాము పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.అనంతరం మండీలో పనిచేస్తున్న మహిళా హమాలీలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఏ.మస్తాన్,రామిశెట్టి కృష్ణ (కమాలమర్రి),ఖాసీం,ముద్దిమడుగు రామ్మూర్తి,అంబటిచలపతి,బాల,లక్ష్మీపతి,రామకృష్ణ,నరసింహులు,బ బాబు,హర్షిత,మోక్షిత ఎంఆర్ఎం మండీ హమాలీలు పాల్గొన్నారు.

ఉలవల గంగమ్మకు వెండి కిరీటం వితరణ

విశాలాంధ్ర-పీలేరు:మం డలంలోని తలపుల పంచాయ తీలో ఉన్న ఉలవల గంగమ్మ అమ్మవారికి పీలేరు పట్టణం కడప రోడ్డుకు చెందిన రెడ్డెమ్మ సురేంద్రరెడ్డి చంపతలు వెండి కిరీటం వితరణ చేశారు. విజయదశమి పురస్కరించుకుని శనివారం అమ్మవారికి వెండి కిరీటం బహూకరించారు. ఆలయ చైర్మన్లు మల్లికార్జున నాయుడు. వెంకటరమణనాయుడు. సాగర్రెడ్డిలకు అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, ఉదయ్ పాల్గొన్నారు.

ఎనిమిది మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: ఎనిమిది మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి నట్లు పీలేరు అర్బన్ ఎస్ఐ బాల కృష్ణ తెలిపారు. మండలంలోని ముడుపులవేముల పంచాయతీ. ఠాణావడ్డిపల్లె సమీపంలో పేకాట ఆడుతుండగా పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఎనిమిది మందిని అరెస్ట్ చేసి రూ.10,850 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి దారుణ హత్య

విశాలాంధ్ర- రామసముద్రం :యువకుడు దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో సంచలనం రేపింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు మండలంలోని చెంబకూరు పంచాయతీ కాటేవారి పలికి చెందిన రామచంద్రకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు రెడ్డి శేఖర్ (23) ఉదయం ఇంటి వద్ద నుండి పని ఉందని బయలుదేరి వెళ్లాడు తిరిగి ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో ఫోను ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నం చేశారు అయితే ఫోను పని చేయలేదు వెంటనే దిగులంబం వారి పలుకు చెందిన వారి ద్వారా సమా చారం అందుకున్న కుటుంబ సభ్యులు నారి గాని పల్లి పంచాయతీ బిరివిలి గుట్టలో తమ కుమారుడుదారుణ హత్యకు గురైన విషయం తెలుసుకున్నారు. విషయం పోలీసులకు తెలియజేశారు.మదనపల్లె రూరల్ సీఐ రమేష్ ఎస్సై వెంకటసుబ్బయ్య సిబ్బందితో కలిసి సం ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుని తల్లిదండ్రుల నుండి మరింత సమాచారం తెలుసుకున్నారు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున మృతదేహాన్ని చూసేందుకు ప్రజలు వచ్చారు. పట్టపగలే హత్య చేయడం తీవ్ర సంచలనంగా మారింది. పోలీసులు హత్యకు వివాహేతర సంబంధం కారణమా లేక మరి ఏదైనా కారణమని పోలీసులు తేల్చాల్సి ఉంది.

పంచాయతీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే పల్లె పండుగ

జయప్రదం చేయాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె : పంచాయతీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికే పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారంఎమ్మెల్యే నివాసం వద్దరామసముద్రం టిడిపి నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టిందని ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గ సముద్రం మండలంలో 14 నుండి 16వ తేదీ వరకు రెండు రోజులపాటు పల్లె పండుగ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి,బిజెపి,జనసేన నాయకులు అధికారులతో సమన్వయం చేసుకొని గ్రామీణ సమస్యలపై దృష్టి సారించాలన్నారు.ముఖ్యంగా సిసి రోడ్లు, మురుగునీటి కాలువలు,వీధి దీపాల ఏర్పాటు,పరిశుభ్రతపై దృష్టి సాధించాలన్నారు.అదేవిధంగా మండల స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని చేయాలన్నారు.అదేవిధంగా వర్గ విభేదాలు విడనాడి తెలుగుదేశం పార్టీ,సీఎం

చంద్రబాబు నాయుడును దృష్టిలో ఉంచుకొని కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడు,కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు.కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్,రామసముద్రం మండల అధ్యక్షులు విజయకుమార్ గౌడ్,మోడెం సిద్ధప్ప,షంషీర్,దారం అనిత,నవీన్ చౌదరి, రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),ముసలికుంట నాగయ్య బాలు స్వామి,జేసిబీ వేణు,పూల మురళి,అన్వర్ బాషా,దుబ్బిగాళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భరోసానివ్వాలి

- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె : పట్టణంలోని స్థానిక జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణ,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్,వెలుగు పాఠశాల కన్వీనర్ భాగ్యలక్ష్మి, శకుంతలమ్మ, జగన్మోహన్, కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య,ప్రొఫసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్ల పూడి తిరుపతో రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్బంగా వయోవృర్థులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావును,మహబూబ్ బాషలను ఘనంగా సత్కరించారు.సీనియర్ సిటిజన్స్ సమస్యలపై కను విప్పు'అనే లఘు చిత్రాన్ని,డైరెక్టర్ రాజా,కథా రచయిత కృష్ణమూర్తి,లఘుచిత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు ప్రారంభించారు.ప్రపంచ వయో వృద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ సీనియర్ సిటీజన్లకు రైల్వే రాయితీ పునరుద్ధ రించాలని కోరారు.సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర జాతీయ సమస్యలను ప్రభుత్వము పరిష్కరించాలన్నారు.2007 చట్టాన్ని ప్రభుత్వాలు చిత్త శుద్ధితో అమలు చేయాలన్నారు.ప్రివిలేజ్ కమిటి మెంబర్ ధనలక్షి రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తికి రూ.20 వేలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మీల దంపతులను రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ సిటిజన్స్ ప్రశంసించారు.

అట్టహాసంగా ముగిసిన శ్రీవిజయ దుర్గాదేవి మహోత్సవాలు

విశాలాంధ్ర-మదనపల్లె : శరన్నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక కోటవీధి నందు శ్రీవిజయదుర్గా దేవి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.ఈ నెల 9 నుండి 13వ తేది ఆదివారం వరకు ఉత్సవాలు శోభయమానంగా కొనసాగాయి. ప్రతిరోజు శ్రీమహా గణపతి పూజ,శుద్ధి పుణ్యాహవాచనం, ఆవాహిత (మహర్నవమి) బ్రహ్మగణ మండప పూజ,సకల దేవతా సహిత శ్రీ విజయ దుర్గాదేవి హెూమము,మహా పూర్ణాహుతి,మహా నైవేద్యము, మంత్ర పుష్పము,మహామంగళ హారతి,తీర్థప్రసాద వియోగము,సాయంత్రం షోడశోపచార పూజలు తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు.నవయుగ స్వర్ణకార సంఘం, మదనపల్లె జ్యువెలర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ,సాయంత్రం మేళతాళాలతో,బళ్ళారి డ్రమ్స్,బాణాసంచా వేడుకలతో, పుష్పపల్లకిలో అమ్మవారి ఊరేగింపు,అంగరంగ వైభవంగా జలనిమజ్జనము జరిగింది. భక్తులు,ప్రజలు దూర్గాదేవిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.నిమజ్జనం కార్యక్రమంలో శ్రీవిజయ దుర్గాదేవి భక్తులు,మదనపల్లె జ్యువెలర్స్ అసోసియేషన్,నవయుగ స్వర్ణకార సంఘం, నాయకులు పచ్చిపాల రామకృష్ణ అచారి,డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,యుగంధర్ ఆచారి,విశ్వ,చిన్న, కార్యవర్గ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

శ్రీ సత్యమ్మ తల్లి సేవలో దివిటి చీఫ్ ఎడిటర్ ఎం.ప్రభాకర్ రెడ్డి

ఆలయ మర్యాదలతో సన్మానించిన ఆలయ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర- పీలేరు : వాల్మీకిపురం మండలం గండబోయనపల్లెలో వెల సిన శ్రీ సత్యమ్మతల్లి అమ్మవారిని విజయదశమి పర్వదినం సంద ర్భంగా దివిటి మాసపత్రిక ప్రధాన సంపాదకులు,పీలేరుకు చెందిన ఎం.ప్రభాకర్ రెడ్డి సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారా యణ రెడ్డి కమిటీ సభ్యులతో కలసి ఆలయ మర్యాదలతో దివిటి న్యూస్ చీఫ్ ఎడిటర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ఎం.సుమతి రెడ్డి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పీలేరు నియోజకవర్గం వ్యాప్తం గా ఇక్కడికి విచ్చేసిన పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్యమ్మతల్లి విశిష్టతను దశదిశలా వ్యాప్తి చేయడంలో జర్నలిస్టులు సహకరి స్తుండడం చాలా సంతోషంగా వుందన్నారు. నవరాత్రి ఉత్సవాలలో పాత్రికే యుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాత్రికేయులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతి అభివృద్ధి ఐక్యవేదిక ప్రధాన ఆశయం

విశాలాంధ్ర- పీలేరు : ఉమ్మడి చిత్తూరు జిల్లా మాల మహా నాడు ఐక్యవేదిక కార్యవర్గ సమా వేశంపీలేరు నియోజక వర్గంలోని వాల్మీకిపురం మం డలం చింతపర్తి గ్రామం కోట పల్లిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి బోధగుంటి శేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన పిదప నాయకులు మాలల సమస్యల పైన, వారి హక్కులు ,సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించడం జరిగింది. భూమిలేని దళిత నిరుపేద కూలీలకు భూ పంపిణీ ద్వారా భూమిని కేటాయించాలని దళితులపై జరుగుతున్న లైంగిక దాడులు భౌతిక దాడులను అరికట్టాలని సమావేశానికి హాజరైన నాయకులు భవిష్యత్తులో ఈ అంశాలపై పోరాటం ప్రారంభించబోతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కోటపల్లికి చెందిన విశ్రాంత బ్యాంకు చీఫ్ మేనేజర్ వి.ముని వెంకటప్పని అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షుడుగా నియమించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జం నారాయణ, రాయలసీమ జోన్ కన్వీనర్ రామాంజులు, అన్న మయ్య జిల్లా అధ్యక్షుడు చేనేపల్లి రమేష్ బాబు, మహిళా నాయకులు రెడ్డమ్మ, వెంకటేశ్వరమ్మ , పార్వతి వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి దంపతులు

విశాలాంధ్ర- వేంపల్లి: చక్రాయపేట మండలం గండిక్షేత్రం లో వీరాంజ నేయస్వామి వారికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆయన సతీ మణి ఉమాదేవిలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దాదా పు రెండు లక్షల రూపాయలు విలువచేసే స్ఫటిక పాత్రను (నైవేద్యపు గిన్నె) దేవాలయ ప్రధాన అర్చకులు కేసరీ స్వామికి అందజేశారు. స్వామి వారీ నైవేద్య పూజా కార్యక్ర మాలకు ఉపయోగించాలని తెలియజేశారు.

నేటి నుండి పల్లె పండగ వారోత్సవాలు

- గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం
- వారం రోజుల పాటు కార్యక్రమం

విశాలాంధ్ర -యర్రగుంట్ల : గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ నేటి నుండి పల్లె పండగ వారోత్సవాల పేరిట వారం పాటు కొనసాగనున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొండెంట్ నిధులతో పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పనులు చేపట్ట నున్నారు. మొదటి రోజైనా సోమవారం ఉద యం పది గంటలకు తిప్పలూరులో పల్లె పండగ కార్యక్ర మాన్ని అధికారులు ప్రారంభించనున్నారు. అనంతరం పది న్నరకు వై కోడూరు గ్రామంలో జరగనుంది.15వ తేదీ హనుమను గుత్తి, ఇల్లూరు, చిన్నదానలూరు గ్రామాల్లో కార్యక్రమం కొనసాగనుండగా 17వ తేదీ వలస పల్లె 19న తుమ్మలపల్లె గ్రామాల్లో పల్లె పండగ నిర్వహించేలా అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, మండల అధికారులు పాల్గొని అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు.

భక్తిశ్రద్ధలతో మారమ్మ తల్లికి పొంగళ్ళు

విశాలాంధ్ర -రాజంపేట: భక్తిశ్రద్ధలతో శ్రీమారమ్మ తల్లికి భక్తులు పొంగళ్ళు పొంగించు కుని మొక్కులు చెల్లించు కున్నారు. మండల పరిధిలోని పాపక్క గారి పల్లి గ్రామంలో వెలసి ఉన్న మారమ్మ తల్లికి ఆలయ ధర్మకర్త ఇండ్లూరి పిచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాపక్కగారిపల్లి, పొదలోపల్లి గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పొంగళ్ళు పొంగించు కున్నారు. ఉద యం మరమ్మ తల్లి కి ప్రత్యేక అభిషేకాలు చేసిన అనంతరం నూతనంగా వస్త్రాధరణ చేసి పసుపు, కుంకుమ, గాజులు, నిమ్మకాయలతో శోభాయ మానంగా అలంకరించారు. అనంతరం ఆసాధులు అమ్మవారిని దీవిస్తూ చెప్పిన కథ అందరిని అలరించింది. అదేవిధంగా భక్తులు తమ వంతుగా అమ్మవారికి మొక్కులు చెల్లించు కున్నారు. విరివిగా వర్షాలు కురవాలని, గ్రామంలో పశుసంపంద పెంపందాలని మొక్కులు చెల్లించుకున్నట్లు ధర్మకర్త ఇండ్లూరి పిచ్చి రెడ్డి తెలియజేశారు. పొంగళ్ళు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఎగ్జిబిషన్‌లో ప్రజా దోపిడి

మున్సిపల్ సిబ్బందిని పెట్టి గెజిట్ ప్రకారం వసూలు చేయాలి: వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎగ్జిబిషన్‌లో గెజిట్ ప్రకారం రుసుము వసూలు చేయాల్సి ఉండగా ఎంట్రి టికెట్టు పండుగ రోజు 150 రూపాయలు వసూలు చేసి ప్రజల సొమ్మును దోపిడి చేశారని మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి ఆరోపించారు. స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంగారు రెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్ను ఎమ్మెల్యే పెద్దాయన వరదరాజుల రెడ్డి అనుచరులు టెండరులో దక్కించుకొని ప్రారంభించిన నాటి నుండి గెజిట్ ప్రకారం కాకుండా అధిక మొత్తములో వసూలు చేస్తున్నారని అన్నారు. పెద్దాయన వరదరాజుల రెడ్డి అధికారులతో అవినీతికి పాల్పడ వద్దంటూ దేవుళ్ళ పటాలు పెట్టి ప్రమాణ స్వీకారం చేయిస్తున్నారని మరీ ఎగ్జిబి షన్‌లో జరిగే అవినీతిపై పెద్దా యన నోరు విప్పి మాట్లాడాల న్నారు. అధిక మొత్తం వసూ లుపై మున్సిపల్ కమీషనర్‌ను ఫోన్‌లో సంప్రదించడం జరిగిందని, పండుగ సెలవుల కారణంగా కమీషనర్ ప్రొద్దుటూరులో లేరన్నారు. మున్సిపల్ సిబ్బందిని పెట్టి ప్రజా సొమ్ము దోపిడీకి గురి కాకుండా అరికట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ గోటూరు వెంకటేష్, జంగమయ్య పాల్గొన్నారు.

శిల్పారామంలో ముగిసిన దసరా సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని శిల్పారామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన దసరా సంబరాలు ఆదివారం అట్టహాసంగా ముగిశాయి. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చివరిరోజుయువరాజా డ్యాన్సింగ్ స్కూల్, యువకిషోర్ మాస్టర్ ఆధ్వర్యం లో కోలాటం, జానపద సినీ పాటలు ప్రేక్షకులను అలరించాయి పాటకు తగ్గ అభినయం, హావభావాలతో ప్రేక్షకుల ను ఆదరించారు. అలాగే వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో కూడా ఆదివారం సాంస్కృతిక ప్రదర్శనలు ముగిశాయి. మాస్టర్ బి. రాజు, శ్రీ రాజా కళా నిలయం వారి చిన్నారుల జానపద సినీ పాటలకు చేసిన నృత్యం ప్రేక్షకులను అలరించింది. చిన్నారుల నృత్యాలు సందర్శకులను అబ్బురపరి చాయి. కార్యక్రమంలో ఏవో సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.5లక్షల వితరణ

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం పార్నపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధికి సదరు గ్రామానికి చెందిన వెంకట్ అను భక్తుడు రూ.5లక్షలు వితరణ అందజేశారు. వెంకట్ తండ్రి మురుసు రామస్వామి జ్ఞాపకార్థం ఈ ఆర్థికసాయం అందజేశారు. గ్రామస్థులు మాట్లాడు తూ సోమవారం నుంచి ఈ నెల 17వ తేదీ వరకు ఆలయంలో షిరిడి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను నిర్వహి స్తామన్నారు. సోమవారం సాయంత్రం అఖండ దీపారాధన, గణపతిపూజ, మంగళవారం ఉదయం గణపతి, గంగానయనం, గోపూజ, యాగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. 16వ తేదీ కలశ ఉపాచార పూజలు, నవగ్రహ, రుద్రహోమం, 17వ తేదీ దీక్షాహోమాలు, అభిషేకాలు, యంత్రప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు పాల్గొని షిరిడి సాయిబాబా అనుగ్రహం పొందాలని కోరారు.

పండుగ పూటా పస్తులేనా?

ప్రభుత్వ పాఠశాలలోని ఆయా, వాచ్మెన్‌లకు 4నెలలుగా అందని వేతనాలు:ఏఐటీయూసీ

విశాలాంధ్ర- కడప రూరల్ : విద్యాసంవత్సరం ఆరంభం నుంచి 4 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు దసరా పండగ కు ఒక్క నెల జీతమైనా రాకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలోని ఆయా, వాచ్మెన్ లు అర్థాకలితో పండుగ పూట పస్తులు ఉంచుతోందని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసీ.బాదుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక హెచ్.మిమిన్ భవన్ యందు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.లింగన్న సమక్షంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాదుల్లా మాట్లాడు తూ ప్రభుత్వ స్కూల్ స్వీపర్స్ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అన్నారు. స్కావెంజర్స్ గా ఉన్నవారు కార్మికులుగా గుర్తించవలసి వస్తుందని, వీరికి కార్మిక చట్టాలు వర్తిస్తాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వీరిని ఆయాల పేరుతో వెట్టిచాకిరీ చేయిం చుకుం టున్నదనే ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో బాత్ రూమ్ములలో మలమూత్రలను శు భ్రపరిచే కార్మికులను ఆయాలు కాకుండా స్వీపర్స్(స్కావెంజర్స్) గా గుర్తించి కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గౌరవ వేతనం 6000 రూ కాకుండా సఫాయి కార్మికుల కర్మచారుల చట్టంలోని 108 జీవో ప్రకారం 11,500 జీతం ఇవ్వాలని లేదంటే పారిశుద్ధ్య కార్మికుల వలె 8 గంటల పని చేస్తున్నారు కాబట్టి వీరిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 21,000 కనీస వేతనంగాని పి.ఎఫ్ ,ఈ.ఎస్.ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి గ్రామాల్లో రాజకీయ వేదింపులు ఆపాలని విజ్ఞప్తి చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-రాయచోటి/ వీరబల్లి : వీరబల్లి మం డలం మట్లి పంచాయతీ లో త్రాగునీటి సమస్య పరిష్కరించడం తమ ధ్యేయమ ని సర్పంచ్ సోమరాపు నాగార్జున ఆచారి తెలిపారు. ఆదివారం పంచాయ తీలోని ఆసాది వాండ్ల పల్లెలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉండడంతో వెంటనే బోరు బండి పిలిపించి బోరు వేయడం తో పుష్కలంగా నీరు పడడంతో సర్పంచ్ కృషిని ప్రజలు అభినందిం చారు. తమ గ్రామంలో ఎక్కడ ప్రజలు తాగునీటి సమస్య ఎదుర్కోకుండా బృహత్తరమైన ప్రణాళిక తో ముందు చూపుతో అభివృద్ధిని తీసుకెళుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. మట్లి గ్రామాన్ని ప్రభుత్వ సహకారం అధికారుల సహకా రంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తమ వంతు ప్రయత్నం చేస్తున్నట్లు నాగార్జున ఆచారి తెలిపారు.

లాంఛనంగా గోకుల్ డెంటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలో గోకుల్ సర్కిల్ నందు గోకుల్ డెంటల్ కేర్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే మాధవి రెడ్డి , టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,పూజా కార్యక్ర మాలు నిర్వహించి ఘనంగా ప్రారం భించారు.ఆదివారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ కడప నగరంలో డాక్టర్ సంద సూర్యప్రకాష్ సుప్రసిద్ధ దంత వైద్యులు కడప నడిబొడ్డులో గోకుల్ డెంటల్ కేర్ ను ప్రజల అవసరాల నిమిత్తం ప్రారం భించడం చాలా ఆనందదాయకమని, ప్రజలకు అన్ని రకాలుగా వైద్య సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుం టూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ సంద సూర్య ప్రకాష్ మాట్లా డుతూ గోకుల్ డెంటల్ కేర్ లో అత్యాధునిక సరికొత్త పరికరాలతో , ఆధునిక చికిత్స ప్రక్రియలైన ఎండో డెంటీ, ఆర్థోడ్ డెంటి, ప్రోస్టోడెంటి, పీరియా డెంటి సౌకర్యం కలిగినటు వంటి ఈ డెంటల్ కేర్ లో అధునాత నమైన చికిత్స?? అందిస్తామని ఈ చికిత్స లను ప్రజలు సహకరించి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో నగరం లోని ప్రముఖ డాక్టర్లు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.